


సున్నితంగా మోగింది అలారం టైంపీస్. రాజశేఖరం మత్తు మెల్లగా వదలసాగింది. లేచి మంచం మీద కూర్చున్నాడు. అలారం టైంపీసు కనిపించ లేదు.

గోడమీద చప్పుడు చెయ్యకుండా తిరుగుతున్న గడియారం కేసి చూశాడు. తొమ్మిది గంటల ఆరు నిమిషా లయ్యింది. బద్ధకంగా ఒళ్ళు విరుచుకున్నాడు. ఒళ్ళంతా నొప్పులుగా ఉంది. మత్తుగా ఉంది. రాత్రి అనుభవానికి గుర్తులు ఇంకా మిగిలి ఉన్నాయి. రాత్రి మరీ ఎక్కువ తాగాడు —బలరామ్‌తో పందెం కాసి.

"నాతో సమానంగా తాగగలిగినవాడు ఈ నగరంలో లేడు" అన్నాడు బలరామ్ నిన్న రాత్రి పార్టీలో.

"అదే మాట నేనూ అంటున్నాను" అన్నాడు తను.

"అయితే పందెం" కళ్ళెగరేస్తూ అన్నాడు బలరామ్.

"ఎంత?"

"వెయ్యి"

"ఎంత?" తను మళ్ళీ అడిగాడు నమ్మకం కుదరక.

"ఎస్ థవుజండ్ బక్స్."

# ముళ్ళపూడి నాగేశ్వరరావు

థవుజండ్ బక్స్, వెయ్యి రూపాయలు తనకీ, బలరామ్‌కీ ఒక లెక్క కాదు.

"వద్దు" అంది పద్మిని. ఆమెకు తాము అలా తాగడం ఇష్టం లేదో, లేక పందెం కాయడం ఇష్టం లేదో తెలియదు. పద్మిని బలరామ్ భార్య.

అదే పరిస్థితిలో సౌజన్య ఏం అంటుందో? ఊహించలేడు. బహుశా ఏం అనదు. ఒక చిన్న నవ్వు నవ్వి వూరుకుంటుంది. ఆ నవ్వులో నిర్లిప్తత, మరేదో భావన మిళితమై ఉంటాయి. అసలు సౌజన్య అలాటి పార్టీలకు రాదు. కాదు, తను పిలవడు. పిలిస్తే వస్తుందేమో! ఆ వాతావరణం ఆమెకి పడదని తన అభిప్రాయం. మరి ఆమె అభిప్రాయం ఏమిటో? తమ అభిప్రాయాలు ఎప్పుడూ కలవవు.

పక్క బెడ్డు కేసి చూశాడు. ఖాళీగా ఉంది. పక్క బట్టలు మడత పెట్టి ఉన్నాయి. చిన్నగా నవ్వుకున్నాడు. ఇంకా ఆమె బెడ్ మీద ఉంటుందను కోవడం మూర్ఖత్వం. గడియారం ఎనిమిది కొట్టకుండా ఆమె ఇంటి దగ్గర నుంచి బయలు దేరుతుంది.

"హాస్పిటల్‌కి వెళ్ళే మొదటి డాక్టర్‌వి నువ్వే నేమో" అన్నాడు తను ఎప్పుడో—ఆమె నవ్వింది. అదే నవ్వు, టిపికల్ స్మైల్.

ఈపాటికి ఆమె ఏ ప్రాణం పోతున్న పేషెంట్‌కో "భయపడకమ్మా తగ్గిపోతుంది" అని చెబుతూ ఉంటుంది.

ఆలోచనల నుంచి తేరుకుంటూ బెల్ నొక్కాడు. మరో రెండు నిమిషాల్లో కాఫీ వస్తుంది—టేబిల్ మీదున్న పేపర్‌ని చేతిలోకి తీసుకున్నాడు. సిగరెట్ వెలిగించాడు.

బలరామ్ ఈ వేళ వెయ్యి రూపాయలు ఇస్తాడు. నిన్న రాత్రి పందెం తనే గెలిచాడు. అవును ఏ పందెం అయినా తనే గెలుస్తాడు. ఓటమి తనకేసి చూసింది చాలా తక్కువ సార్లు.

ఆ వెయ్యి ఏం చెయ్యాలి? సౌజన్య కిస్తే? అవును, సౌజన్య కిస్తే ఏమంటుంది?

"ఛీ ఆ పెరవ డబ్బు నా కిస్తున్నారా? దాన్ని ముట్టుకుంటేనే పాపం" అని అనదు. అలా అంటే బాగుంటుందేమో. అవి తనకా మరింత దగ్గరయ్యే వాళ్ళమో ఆమె ఏం మాట్లాడకుండా తీసుకుంటుంది. బహుశా తనపేర బాంక్‌లో వేస్తుంది.

కాఫీ వచ్చింది. కాదు, మీనా కాఫీ తెచ్చింది. మీనా బెంగాలిది. ఎప్పుడు ముసిముసిగా ఉంటుంది. ఆమె బెంగాలీదే అయినా భాష ప్రాబ్లమ్ కాదు. ఎందుకంటే ఆమెకు మాటలు రావు. సంవత్సరం క్రితం గర్భం పోగొట్టుకోవడానికి ఏదో నాటు వైద్యం చేయించుకుని చావు బ్రతుకుల్లో వుండగా హాస్పిటల్‌కి వచ్చింది. దానికి సౌజన్యే వైద్యం చేసింది. ఆర్యాత ఆనింట్లో పని మనిషిగా పెట్టుకుంది.

కాఫీ గ్లాసులోంచి పొగలు వస్తున్నాయి. సౌజన్య వేడిగా ఉండే కాఫీ తాగదు. తనకి మాత్రం జీవితం లాగ కాఫీ కూడ వేడిగా ఉండాలి.

• • •

టబ్‌లోకి దిగగానే ఒంటికి ఏదో అయినట్టు అనిపించింది. నీళ్ళ స్పర్శ విచిత్రంగా ఉంది. పక్కనే ఉన్న టేప్ రికార్డర్‌లోంచి సన్నగా సంగీతం వస్తూంది. సిగరెట్టు వెలిగించి గట్టిగా రెండు దమ్ములు లాగాడు రాజశేఖరం. ఏ సిగరెట్టు

నైనా అయిపోయే లోపల దాన్ని వీలయినన్ని సార్లు పీలుస్తాడు. సిగరెట్లనీ, జీవితాన్నీ పూర్తిగా అనుభవించాలనేది అతని అతని అభిప్రాయం. ఎవరో అన్నట్టు జీవితమనే మధు పాత్రలోని ఆనందమనే మధువును చివరి బిందువు దాకా ఆస్వాదించాలనేది అతని అభిప్రాయం.

ఆరోజు పదిన్నరకి మిస్టర్ అరోరాతో అపాయింట్ మెంట్ వుంది మిస్టర్. అరోరా బొంబాయినుంచి వస్తున్నాడు కేవలం తనని కలుసుకొనడానికి. కొన్ని ముఖ్యమైన బిజినెస్ విషయాలు మాట్లాడడానికి. అరోరా తనికి చాలా కావల్సిన వాడు బిజినెస్ దృష్ట్యా తనుకూడా అరోరాకి అంతే.

రాజశేఖరంకి హటాత్తుగా ఆశ్చర్యం వేసింది. ఒక్క క్షణం కూడా ఖాళీలేని బిజినెస్ చేస్తూ తను జీవితాన్ని ఎంత గొప్పగా అనుభవిస్తున్నాడు. ఈ మధ్య సౌజన్యతో కలసి ఏదో తెలుగు సినిమాకి వెళ్ళాడు. సినిమా గురించి ఏం గుర్తులేదు కాని, ఒక పాటలోని రెండు లైను మాత్రం గుర్తుండిపోయాయి. "జీవితం నీకు వరం చేసుకో సుఖమయం" ఆ పా టెందుకో తనని ఉద్దేశించి రాసినట్టనిపిస్తూంది.




# హేపీ బాత్ డే టు యూ!

## హిందుస్థాన్ శానిటరీ వేర్, సోమా మెటల్ ఫిట్టింగ్స్, సోమానీ పెల్కింగ్టన్స్ వాల్ టైల్స్‌తో

హిందుస్థాన్ శానిటరీ వేర్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

సోమా ప్లంబింగ్ ఫిక్చర్స్ లిమిటెడ్

సోమానీ పెల్కింగ్టన్స్ లిమిటెడ్

2, రెడ్ క్రాస్ ప్లేస్, కలకత్తా-700 001

హిందుస్థాన్ శానిటరీ వేర్ ఉత్సాహకరమయిన రంగులతో వచ్చింది. సోమా మెటల్ ఫిట్టింగ్స్ అంతర్జాతీయ అందితానికి సరియైనది. లీకు అవకుండా, డ్రిప్ కాకుండా నమ్మకంగా పని చేసేది. సొగసుగా తీర్చిదిద్దబడింది. 5 సంవత్సరాలకు గ్యారంటీ ఇవ్వబడింది. సోమానీ పెల్కింగ్టన్స్ వాల్ టైల్స్ ముగ్ధుల్ని చేసే డిజైన్లూ రంగులూ. శుభ్రం చెయ్యడానికి సులభం.

ఆలోచనలు మళ్ళీ సౌజన్య చుట్టూ ముసురు కుంటున్నాయి. సౌజన్య ఎందు కలా ఉంటుంది? ఆమెకు ఆమె హాస్పిటలు, పుస్తకాలు, సంగీతం తప్పిస్తే మరేం పట్టవు. ఆమె ఎప్పుడూ వాటిలో ఏదో ఒక దానిలో లీనమై ఉండి పోతుంది. ఆమెకు అసలు సోషల్ లైఫ్ మీద ఇంట్రస్టు ఉన్నట్టు కనిపించదు. తనకీ ఆమెకీ ఎంత తేడా? తనెప్పుడూ ఆనందంకోసం అర్రులు చాస్తూ ఉంటాడు.

తన జీవితాన్ని గురించి తల్చుకోగానే అతనికి ఒళ్ళు పులకరించింది. ఊపిరి గట్టిగా తీసి వదిలాడు. తను ఎంత అదృష్టవంతుడు? చిన్నప్పటి నుంచి తనెప్పుడూ కష్ట పడలేదు. లోటంటే దాన్ని ఎరగడు. ఏవో ఒకటి రెండు ప్రేమ వ్యవహారాలు తప్పితే... అసలు ముందర కొన్ని ప్రేమలు ఫెయిలయి పోవాలి. అప్పుడే చాలా మందిని ప్రేమించ డానికి అవకాశం కలుగుతుంది. మొదటి ప్రేమే సక్సెస్ అయిపోతే జీవితంలో ఎక్సైట్‌మెంట్ ఉండదు.

సౌజన్యదీ తనదీ ప్రేమ వివాహం కాదు. పెద్దలు కుదిర్చినది. కాని తను ఇష్టపడే చేసుకున్నాడు. అసలు, సౌజన్యని ఎవడేనా కళ్ళకద్దుకుని పెళ్ళి చేసుకుంటాడు. ఆమెలో ప్రతి మగాడు తన భార్యకు ఉండాలని కోరుకునే లక్షణాలన్నీ ఉన్నాయి—అందం, చదువు, డబ్బు, సంస్కారం.

ప్రేమంటే గుర్తొచ్చింది—అసలు సౌజన్య ప్రేమించ గలదా? డాక్టర్ సౌజన్య, ఎమ్. డి. ఎప్పు డేనా ప్రేమ గురించి ఆలోచించి ఉంటుందా? చదువు కుంటున్నంత కాలం చదువుకీ, తర్వాత వైద్య వృత్తికీ ఆమె జీవితం అంకితం అయిపోయింది. ఆమెకు బహుశా మిగతా విషయాల గురించి ఆలోచించడానికి టైం లేదు.

రాజశేఖరానికి హఠాత్తుగా జాలి వేసింది. "పూర్ గాల్" అనుకున్నాడు... మరోసారి అనుకున్నాడు. ఆమెకీ తనకీ ఎంత తేడా? తన అనుభవాలన్నీ గుర్తొచ్చాయి. ఎంతమంది అమ్మాయిల్ని తను ప్రేమించాడు? క్రిందటి సంవత్సరం యూరప్ టూరు నిజంగా జీవితంలో మరచిపోలేని అనుభూతి.

"మావాళ్ళ కంటే మీరే బాగా డాన్స్ చేస్తారు" అంది మిసెస్ జాక్సన్ మెరిసే కళ్ళతో.

"యు నో రియల్లీ హౌటు మేక్ లవ్?" అంది లిండా తన నడుం చుట్టూ చేతులు బిగిస్తూ.

ఓహో పారిస్! ప్రతివ్యక్తీ తన యౌవనంలో చూసి తీరాల్సిన నగరం. చూడని వాళ్ళ జీవితం వ్యర్థం.

"పారిస్ మీద ఒక జోక్ ఉంది—తెలుసా! అక్కడ అందరూ పరిగెడుతూ నడుస్తారుట. ఎందుకో తెలుసా? ఫ్యాషన్స్ మారిపోతాయేమో నని" అంది సౌజన్య తను టూర్ నించి తిరిగి వచ్చిన తర్వాత ఇచ్చిన పార్టీలో.

"పారిస్ వెళ్ళిన మీకంటే సౌజన్యకు పారిస్ గురించి ఎక్కువ తెలుసు" అంది చంద్రమతి—రాజారావు భార్య.

పారిస్ గురించి విన్నప్పుడల్లా నాకు సన్నటి సందులు, ఇరుకు గదులు, మూడు రోజుల నించీ భోజనం చెయ్యని ఆర్టిస్టులు గుర్తుకు వస్తారు. నాకే కాదు, 'మూన్ అండ్ సిక్స్‌పెన్స్' క్రానిన్ 'క్రూసేడర్స్ టూంబ్' చదివిన ఎవరి కేనా అవే గుర్తుకు వస్తాయి" నెమ్మదిగా అంది సౌజన్య. అవును...పుస్తకాలే ఆమె జీవితం.

ఆ రోజెందుకో ఆలోచన లన్నీ సౌజన్య చుట్టూ తిరుగుతున్నాయి. ఎప్పుడో సౌజన్యని అడిగాడు. "నువ్వెవర్నేనా ప్రేమించావా?"

ఆమె అడిగింది: "ఏం?"

"కనీసం పెళ్ళికి ముందు నువ్వెవర్నేనా ప్రేమించావా? నేనేం అనుకోను చెప్పు. అది సహజం. సిగ్గు పడాల్సిన విషయమేం కాదు."

ఆమె నవ్వింది. ఆమె అలా నవ్విందంటే ఇంక సంభాషణ జరగదు.

స్నానం అయిపోయింది. షేవ్ చేసుకుంటుంటే మీనా వచ్చి సంజ్ఞ చేసింది— టెలిఫోన్ వచ్చిందని. వెళ్ళి ఎత్తాడు. అవతల వేపు మాట్లాడుతున్నది తన పి. ఎ. మిస్టర్ ఆరోరా. రావటల్లేదు. ఆయన భార్యకు ఒంట్లో బాగోలేదుట. 'థాంక్ గాడ్' అనుకున్నాడు. ఈ ఆఫీసుకి వెళ్ళక్కరలేదు. రెస్టు తీసుకోవచ్చు.

* * *

మెల్లగా తోశాడు. తలుపు తెరుచుకుంది చప్పుడు చెయ్యకుండా. ఆ గదిలోకి తను వచ్చి చాలాకాలం అయిపోయింది. ఎందుకో ఆవేళ సౌజన్య గదికి వెళ్ళా లనిపించింది. కిందటి సారి వచ్చినప్పుడు ఆ గది ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉంది. అందంగా సర్దబడి ఉంది. ఆ గదిలో ఉన్న ప్రతి వస్తువులోను సౌజన్యకున్న సౌందర్యాభిలాష కనపడుతూంది. అప్పుడు కాని రాజశేఖరుకి తట్టలేదు, అందం గురించి ఆమె కూడా శ్రద్ధ తీసుకుంటుందని.


గోడమీద వరసగా అమర్చబడి ఉన్నాయి ఫోటోలు. అందమైన ఫ్రేముల్లో బిగించబడి ఉన్నాయి. అన్నీ అందమైన వాళ్ళవి మాత్రం కాదు. వాళ్ళ అమ్మా నాన్న, తనూ సౌజన్య, ఇంకా సౌజన్య తన అక్కలతోటి, అన్నయ్యలతోటి వదినలతోటి ఉన్న ఫోటోలు. కిటికీ తలుపులు వేసి ఉన్నాయి తెరిచాడు. గాలి రివ్వున వీచింది. ఆ కిటికీ దగ్గరే కూర్చుని సౌజన్య ఎన్నో అందమైన సాయంత్రాల్ని గడుపుతుంది. ఉదయం ఎండలో మెరుస్తున్న సముద్రం వయసులో ఉన్న ఆడపిల్లలా ఉంది.

రెండు గాడ్రెజ్ బీరువాలు పక్కపక్కగా ఉన్నాయి. తాళం చెవులు తాళంలోనే ఉన్నాయి. బహుశా మర్చిపోయి వెళ్ళిపోయి ఉంటుంది.

బీరువా తీసి చూద్దామనిపించింది. మొదటి బీరువా తెరిచాడు. పై అరలో ఏవో మందులు ఉన్నాయి. మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఇచ్చినవేమో! మందులు పెద్ద ఎక్కువగా లేవు. అవును, అవి హాస్పిటల్‌లో కొనుక్కోలేని పేషెంట్సుకి ఇచ్చేస్తుంది. డబ్బు విలువ బొత్తిగా తెలియదు. ప్రైవేటుగా ప్రాక్టీసు కూడా చెయ్యదు. కింద రెండు అరలోనూ బట్టలు ఉన్నాయి.

రెండవ బీరువా తెరిచాడు. అనుకున్నట్టుగా అందులో పుస్తకాలు ఉన్నాయి. మొదటి అరలో ఇంగ్లీషు పుస్తకాలు, రెండవ అరలో తెలుగు




పూర్తి జీవితానికి అసాధారణమైన బలం

జీవనానికి మరింత కుతూహలాన్ని చేకూర్చి పెడుతుంది. ఒకాసా మీ శరీరంలో బలం, శక్తి తిరిగి సమకూర్చటానికి ఇందు శక్తివంతమైనే 6 రసాయనిక పదార్థాలు, 6 ఖనిజములు, 10 అత్యావశ్యకమైన విటమినులు, అశ్వగంధ, యొహింబైన్ వంటి మొక్కల సారములు ఇమిడి వున్నాయి. ఒకాసా తీసుకోండి. జీవితం ఆనంద మయమౌతుంది.

ఇప్పుడు అనువైన కొత్త ప్యాక్‌లో

ఒకాసా

పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.

ఒకాసావారి ఉచిత పుస్తకంకోసం వ్రాయండి:

OKASA CO. PVT. LTD.
P.O.Box No. 396. Bombay-400 001.

O37

పుస్తకాలు.

పక్కనే నీలిరంగు అట్ట ఉన్న ఆల్బమ్ ఉంది. తెరిచి చూశాడు. మొదటి పేజీలో ఇంగ్లీషులో రాసి ఉంది. "ఈ ప్రపంచంలో ఆనందాన్ని పంచి పెట్టడానికి ప్రయత్నించిన కొందరు వ్యక్తులు."

కొన్ని ఫోటోలు, కొన్ని పేపర్ కటింగ్‌లూ, కొన్ని పుస్తకాల వెనుక ముద్రించినవీ — అన్నీ రచయితలవీ, కవులవే. షేక్స్‌పియర్, షెల్లీ, కీట్స్, బైరన్, హావ్స్, క్రానిన్, ఫ్లాబర్ట్, మపాసా, చెకోవ్, టాల్‌స్టాయ్ .. ఎందరో తనకి తెలియని వాళ్ళు. తెలుగు వాళ్ళవి కూడా ఉన్నాయి. తిలక్, బుచ్చిబాబు, పద్మరాజు, గోపీచంద్, రావిశాస్త్రి ... ఎందరో. అయితే ఆఖరి పేజీలో ఫోటో చూసి కొంచెం షాక్ తిన్నాడు. అది చైతన్యది. చైతన్య తనకు తెలుసు.

చైతన్య హాస్పిటల్‌లో అసిస్టెంట్ సివిల్ సర్జన్‌గా వర్క్ చేస్తున్నాడు. అతనికి సౌజన్యకీ చాలా కాలం నుంచి స్నేహం ఉందని తెలుసు. అతను కథలు, కవిత్వం రాస్తాడని కూడా తెలుసు, కాని అతను అంత గొప్ప పక్కన ఉండే అంత అర్హత ఉన్నవాడని అనుకోలేదు.



అడుగు అరలో కనిపించింది అది. పల్లటి అట్ట మెత్తగా ఉంది. పుస్తకం అంతా ముందు వెంచి వెనక్కి తిప్పి చూశాడు. అక్కడక్కడ రాసి ఉంది. దానికి జీవం లేదు కాని బహుశా ఆమె తనలోని జీవాన్ని అందులో దాచి ఉంటుంది. అది సౌజన్య డైరీ. బీరువాలో పెట్టి తాళం వేశాడు కాని మళ్ళీ ఎందుకో బీరువా తెరచి చేతుల్లోకి తీసుకున్నాడు.

చదివితే? పోనీ చదివితే. అసలు ఒకరి డైరీ చదవటానికి అభ్యంతరం ఏమిటి? ఇతరుల ఉత్తరాలు, డైరీలు చదవకూడదు. అయినా భార్యా భర్తల మధ్య రహస్యాలేమిటి? ఆమె తన భార్య తన స్వంతం. ఆ గది తనది. బహుశా ఆ డైరీ తనది కాదు. ఏదో మందుల కంపెనీ ఇచ్చింది.

చివరికి చదవడానికే నిశ్చయించుకున్నాడు.

మొదటి పేజీ తిప్పాడు. "జ్ఞాపకాల గుర్తులు' అని రాసి ఉంది. తర్వాత పేజీలో నీలం ఇంకులో రాసి ఉంది—"జీవితంలో నిజమైన విధానం ద్వేషించడం కాదు, ప్రేమించలేకపోవడం — బుచ్చిబాబు."

ఆ వాక్యాన్ని చూసి రాజశేఖరం కొంచెం ఆశ్చర్య పోయాడు. అతని చేతులు వణికాయి. ఇంతవరకు కొంచెం కూడా తెలియని సౌజన్య అంతర్గత భావాల్ని తను తెలుసుకోబోతున్నాడు. రహస్య మందిరం తలుపుల్ని తెరవబోతున్నాడు.

డైరీ అన్ని రోజులూ రాసిలేదు. అప్పుడప్పుడు రాసి ఉంది. రాసిన దాని మీద తారీకు వేసి ఉంది చదవడం మొదలు పెట్టాడు. మొదటి పేజీలో హాస్పిటల్ గురించి రాసి ఉంది. హాస్పిటల్ గురించి ఆమె అభిప్రాయాలూ, దాన్లో తీసుకు రావలసిన మార్పులు — ఇవీ. కాని చాలా బాగా రాసింది. తర్వాత సాహిత్యం గురించి, సినిమాల గురించి, సంగీతం గురించి —

ఒక పేజీలో ఇలా ఉంది: "అబ్బ ఎంత బాగుంది! చిన్నప్పు డెప్పుడో చదివాను నాన్డిటైల్డ్‌గా. మళ్ళీ ఇప్పుడు చైతన్య వలన చదవడం పడింది. "డేవిడ్ కాపర్ ఫీల్డ్" నిజంగా గొప్ప నవల! అంత గొప్ప నవల గురించి ఏం రాయాలో తెలియటం లేదు. ఎవరో ఫ్రెండ్ దగ్గర నుంచి తెచ్చానంటున్నాడు. కాని నా కనుమానమే. నా కోసం కొని తెచ్చాడని, అది అతి నెప్పుడో చదివేశాడు.

"చాలా థాంక్స్ నా కోసం శ్రమపడ్డావ్" అంటే "పర్వాలేదు. అలాటి నవల నేను ఒకటైనా రాయాలని ఆశీర్వదించండి" అన్నాడు. నిజంగా చైతన్య విచిత్రమైన వ్యక్తి. నే నంటే ఎందు కతని కంత గౌరవం

మరో చోట ఇలా ఉంది.

సాయంత్రం సముద్రంకేసి చూస్తూ, సుశీల పాట వింటున్నా. చైతన్య వచ్చాడు. టేప్ రికార్డర్ వాల్యూమ్ తగ్గించాను. "వద్దు అలాగే ఉంచండి ఆ పాట వింటుంటే నన్ను నేను మరిచిపోతాను. అదేమిటో చెప్పలేను. అవ్యక్తానందం అంటే అదే నేమో? నిజం చెపితే నవ్వుతారేమో కాని నాకు సుశీల పాట వింటూ చచ్చిపోవా లనిపిస్తుంది." ఎంత బాగా మాట్లాడతాడు. అదే అన్నాను. "నాకు మాత్రం సుశీల పాటలకంటె మీ మాటలే బాగుంటాయి." అతను చిన్నగా నవి అన్నాడు. "కాని ప్రపంచంతో అన్నిటికంటె మధురమైనవి మీ నవ్వులు" — నేను నవ్వేను."

పేజీలు తిరుగుతున్నాయి. రాజశేఖరం ఒంట్లో ఒక విధమైన సంచలనం కలిగింది. కాళ్ళు పట్టు వదిలేసినట్టయ్యాయి. చిన్నగా చెమట పట్టింది. వెళ్ళి కుర్చీలో కూర్చుని ఫాన్ వేసుకున్నాను. తర్వాత ఉన్న పేజీలన్నీ ఒకసారి చదివెయ్యాలనిపించింది. ఆతనికి. పేజీలు తిప్పడం కష్టంగా ఉంది. వాళ్ళు వణుకుతున్నాయి.

—ఆయన వూళ్ళో లేరు. కాదు దేశంలలో నే లేరు. యూరప్ టూర్‌కి వెళ్ళారు. నిజానికి ఆయన లేని లోటే కనిపించటం లేదు. ఆయన లోకం, ఆయన జీవితం ఆయనవి. నా లోకం నా జీవితం నావి. రైలు పట్టాలు లాంటి జీవితాలు మావి. చైతన్య ఎక్కడో రాసినట్టు మే మిద్దరం యాంత్రికంగా కలిసి ఉంటున్నాం. చైతన్య ఎంత బాగా రాస్తాడు. కథలైనా, కవిత్వమైనా సాధారణ విషయాన్ని ఎంత అందంగా చెబుతాడు. అతను జీవితాన్ని అందమైన కోణాల్లోంచి చూస్తాడు.

"అలా చూస్తా రేమిటి?" అన్నాను.

"ఎలా?"

"అలా."

అతను నవ్వాడు. "పది సంవత్సరాల క్రితం నేను స్టూడెంటుగా మిమ్మల్ని మొదటిసారి చూసి నప్పటి నుంచి నేను అలాగే చూస్తున్నాను."

అతని చూపుల్లో ఏదో అవ్యక్తమైన ఆరాధన ఉంది. నాకు ఎప్పటినించో అనుమానంగా ఉంది. అనుమానం ఏమిటి అది నిజం. అతను నన్ను, నన్ను..

"నే నంటే నీ కెందుకంత అభిమానం?" ఒకసారి అడిగాను.

"కృష్ణశాస్త్రిగారి కృష్ణపక్షం చదివారు కదా అందులో ఒక కవిత ఉంటుంది. నా మనసేల నిన్ను ప్రేమించు ... అని. దానికి సమాధానం ఏమిటి?"

"అది కవిత. ఇది జీవితం."

"నాకు కవిత్వమే జీవితం. కాదు కాదు నా జీవితమే ఒక కవిత."

ఇంకా అలాగే సాగిపోతోంది. అంతా చైతన్య గురించే. ఒక పేజీలో ఇలా ఉంది.

— ఆ రోజు మళ్ళీ మరో కవిత రాసి తెచ్చాడు. అది తనకి దక్కని ప్రేయసిని తలచుకుంటూ రాసిన కవిత. నామీదే రాసేడని తెలుస్తూనే ఉంది.

"తప్పుకదా ఇలా రాయటం?"

"అసలు తప్పం టే ఏమిటి?"



నాకేం మాట్లాడాలో తెలియలేదు.

"ఇది తప్పు. ఇది తప్పుకాదని ఏదీ లేదు. పరిస్థితులను బట్టి అవి నిర్ణయించబడతాయి. నా ఉద్దేశంలో ఎక్కడ వాడికి బాధకలిగించనంతవరకూ ఏ పనీ తప్పు కాదు. మీకు బాధగా ఉంటే చెప్పండి మానేస్తాను."

నేను చైతన్యని ప్రేమిస్తున్నానా? ఈ ప్రశ్న నాలో ఎప్పుడో తలెత్తి పోయింది. కాని కష్టంమీద అణుస్తూ వచ్చాను. ఇప్పుడు ఎదుర్కోలేక తప్పట్లేదు. ఎవర్నైనా మభ్యపెట్ట వచ్చు కాని మనని మనం మభ్యపెట్టుకోలేం. నిజం ఒప్పుకోక తప్పదు. ఆత్మద్రోహం చేసుకోవడం ఆత్మహత్యకంటే కష్టం.

నిజం. అవును. ఇది నిజం. నేను చైతన్యని ప్రేమిస్తున్నాను.

రాజశేఖర్ గుండె ఒక్కసారి ఆగిపోయి మళ్ళీ కొట్టుకోవడం మొదలుపెట్టింది. అది సౌజన్య, తన భార్య ప్రేమించడం, జీవితాన్ని అనుభవించడం చేతకాని మనిషని తను అనుకుంటున్న వ్యక్తి, తన సొంత చేతులతో రాసిన వాక్యం.

ఇంక చదవకూడ దనుకున్నాడు. కాని చదవకుండా ఉండలేకపోయాడు.

"అబ్బ ఈ వేళ ఎంత అందంగా ఉన్నారు?" అన్నాడు చైతన్య. ఆ నీలం రంగు చీరంటే అతనికి ఇష్టం అని నాకు తెలుసు.

"ఎంత అందంగా ఉన్నాను?"

"మిమ్మల్నిలా చూస్తుంటే పతిపోతోంది, ఏదేదో చెయ్యాలనిపిస్తోంది."

"ఏం చెయ్యాలని పిస్తోంది?"

"కొన్ని విషయాలు చెప్పడానికి బాగుండవు. మీ కెప్పుడైనా చెప్తానా ఒక రచయిత ఏమన్నా డంటే — శరీరాలంత విశాలంగా మనస్సు లెలాగ ఉంచలేం కదా."

అతని భావం నా కర్థమయింది.

నిజమే. మేం శారీరకంగా కలవక పోయినా మాన సికంగా కలిసిపోయా మేమో.

కొన్ని పేజీలు పోయిన తర్వాత ఎర్ర సిరాతో రాసి ఉంది.

"నాలో ఏదో సంఘర్షణ జరుగుతోంది. చైతన్యను నేను మరీ దగ్గరగా వస్తున్నానా? లేదు నా జీవితం నేను. చైతన్య జీవితం వేరు. సాధ్యమైనంత వరకు చైతన్యని దూరంగా ఉంచాలి. అందుకే ఇంటికి రావద్దని, హాస్పిటల్‌లో కూడ కనిపించవద్దనీ చెప్పాను. అప్పుండె వార్డుకేసి వెళ్ళడం మానేశాను."

రెండు పేజీల తర్వాత ...

"నాకు నిగ్రహశక్తి అంత తక్కువ ఉందనికాని, నేను చైతన్య పట్ల అంత ఆకర్షితు రాలినయ్యానని కాని నే నెప్పుడూ అనుకోలేదు. అతన్ని చూడకుండా బ్రతకలేనేమో అనిపిస్తోంది.

ఈ నాలుగు రోజుల్లో నా పట్టు పూర్తిగా సడలి పోయింది. సాయంత్రం ఇక ఆగలేక ఫోను చేశాను. అవతలవైపు చైతన్య వెంటనే ఫోను ఎత్తాడు.

"చైతన్యా" అన్నాను. "వస్తున్నాను" అని అతను ఫోన్ పెట్టేశాడు. అంటే నేను ఫోను చేస్తానని అతను వూహించాడన్నమాట.

ఇక చదివే ఓపిక లేక డైరీ మూసేశాడు.

తను ఇన్నాళ్ళూ ఎంత కళ్ళు మూసుకుని బతుకుతున్నాడు.? డామిట్! డామ్ ది హోల్ థింగ్. ఒకటి కాదు. రెండు కాదు. పది సంవత్సరాల నుంచి సాగుతూంది ఈ వ్యవహారం.

సౌజన్య గురించి తనెంత తక్కువగా అంచనా వేశాడు. ఈ విషయం తనకు తెలిసినట్టు ఆమెకు తెలిస్తే ఆమె రియాక్షన్ ఎలా ఉంటుంది? ఆమె మామూలుగా ఆ నిర్లిప్త నిరుద్వేగ ముఖంతో ఉండగలదా?

డైరీ లోపల పెట్టి తాళం వేశాడు. అలి విండా ప్రశ్నలు. ఇప్పుడు తనేం చేయాలి? ఏం చేయాలి?

"మీరిక్కడున్నారా?" ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు.

సౌజన్య నిలబడి ఉంది. తెల్లని చీర మీద అక్కడక్కడ నల్లటి పూలు—తెల్లటి జాకెట్టు — చేతి మీద తెల్లటి షి ఫాన్, ఆమె కళ్ళలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోంది.

"సరే ఈ వేళ ఆఫీసుకి వెళ్ళలేదు ఏం తోచక. ఆపేశాడు.

ఆమె కళ్ళు స్నేహ పూర్వకంగా నవ్వుతున్నాయి.

"భోంచేశారా?"

"లేదు."

"పద్దాం రండి."

● ● ●

భోజనం అయిన తర్వాత నిద్ర పోవాలని రాజశేఖరం చాలా ప్రయత్నించాడు. కాని నిద్ర పట్ట లేదు. చాలా కాలం తర్వాత మళ్ళీ 'రీడర్స్ డైజెస్ట్' చదవడం మొదలు పెట్టాడు. ఒక గంట అయి పోయిన తర్వాత నిద్ర పట్టింది.

మెలకువ వచ్చేసరికి ఐదయ్యింది. చన్నీళ్ళతో మొహం కడుక్కున్నాడు. లేవగానే 'టీ' తాగటం అలవాటు. బెల్ కొట్టాడు. మీనా రాలేదు. మళ్ళీ కొట్టాడు. అయినా రాలేదు. రూమ్‌లో నుంచి బయటకు వచ్చాడు. అప్పుడు తెలిసింది ఆమె ఎందుకు పలకలేదో. బాల్కనీలో కుర్చీలు సర్దుతూంది. సౌజన్య కూడా అక్కడే ఉంది.

"రండి మీరు సాయంత్రం బయటకు వెళ్ళరు కదా" అంది సౌజన్య. ఆమె మొహంలో ఏదో కొత్త హావభావాలు కనిపిస్తోంది.

"ఏం. ఏమిటి" అన్నాడు.

"చైతన్యని టీకి రమ్మన్నాను. ఈ పాటికి వచ్చేస్తా ఉండాలి" అంది సౌజన్య.


ఆమె అంటూండగానే ఇంటిముందు స్కూటర్ ఆగింది. చైతన్య తిన్నగా పైకి వచ్చాడు.

"గుడీవినింగ్. ఆలస్యం అయినందుకు క్షమించాలి" అన్నాడు నవ్వుతూ. చైతన్య వయస్సు ఇరవై అయిదు పైన ఉంటుంది. ఆకాశం నీలంరంగు పాంట్ మీద సముద్రం నీలంరంగు షర్ట్ వేసు కున్నాడు.

రాజశేఖరం దగ్గరకు వచ్చి షేక్ హాండ్ ఇస్తూ "యూరప్ నుంచి వచ్చిన తర్వాత మిమ్మల్ని చూడ లేదు. నైస్ టు సీ యూ ఎగైన్."

మీనా టిఫిన్ తీసుకొచ్చి పెట్టింది.

"మీరు స్విట్జర్‌లాండ్ వెళ్ళారా?"



వెళ్ళొస్తున్నట్టు తల వూపాడు రాజశేఖరం.

"నాకు కూడా యూరప్ అంతా చూడాలని ఉంది. ముఖ్యంగా స్విట్జర్లాండ్. నా చిన్నప్పుడు మా మామయ్య స్విట్జర్లాండులో ఉండి వచ్చారు. ఎప్పుడూ దాని గురించి చెబుతూ ఉండేవాడు. అప్పటి నుంచీ నాకు స్విట్జర్లాండ్ చూడాలనీ కోరిక."

రికార్డ్ ప్లేయర్ ఆన్ చేసింది సౌజన్య.

"నీకిష్టమైన పాట అంది చైతన్యని చూస్తూ.

"ఇలాగే, ఇలాగే సరాగమాడితే. ." అక్కడ పరుచుకున్న నిశ్శబ్దానికి ఆ పాట అందమైన రంగుల్ని పులుముతోంది.

చైతన్య అప్పటి వరకు తన చేతిలో ఉన్న పాకెట్ విప్పాడు. అందులో రెండు పుస్తకాలు ఉన్నాయి. వాటిని సౌజన్యకి అందించాడు.

"ఇంకా పది రోజులు పడుతుందన్నాడు ప్రెస్‌వాడు. కాని వాణ్ణి బలవంతపెట్టి ఈ వేళకు పూర్తయ్యేలా చేశాను."

"ఈ వేళ నా పుట్టిన రోజని నీకెవరు చెప్పారు? సౌజన్య కళ్ళలో ఆశ్చర్యం కనిపిస్తూంది.

"ఎప్పుడో మీరు చెప్పి ఉంటారు."

"ఏమిటి ఈ వేళ నీ పుట్టిన రోజా?" ఆశ్చర్యంగా అడిగాడు రాజశేఖరం.

"అవును."

ఆమె చేతిలో నుంచి ఒక పుస్తకాన్ని అందుకున్నాడు రాజశేఖరం.

"ప్రేమ పూజారి—కవితా సంపుటం—కృష్ణ చైతన్య అని ఉంది. ముఖ చిత్రం చాలా అందంగా ఉంది. రకరకాల అందమైన పువ్వుల మధ్యగా ఒక అందమైన అమ్మాయి ఉంది.

మొదటి పేజీలో నీలం రంగు ఇంకులో నున్నగా రాయబడి ఉంది. "కోటి జన్మల ఆనందం మీరు ఈ జన్మలోని పొందాలని, ఇలాటి జన్మదినాలు ఇంకా అనేకం రావాలని కోరుతూ—చైతన్య."

రెండవ పేజీలో ...

"నిన్నగా సాగిపోయే నా జీవితంలో సౌందర్యపు తుఫానుల్ని లేపి, నన్ను ఆనంద సముద్రంలో ముంచేసిన ఆమెకూ, ఆమె స్నేహానికీ ..." అని ఉంది.

"ఎవరికి ఈ అంకితం" అడిగాడు రాజశేఖరం.

"అవును ఎవరికి?" నవ్వుతోంది సౌజన్య.

"ఏమో" అన్నాడు చైతన్య. ముగ్గురికీ తెలుసు ఎవరికో. కాని బయట పెట్టే ధైర్యం ఎవరికీ లేదు.

పేజీలు తిప్పాడు. తెలిసిన అక్షరాల్లో తనకు తెలియని భావాలు. అన్నీ ప్రేమ కవితలే.

పుస్తకంలోంచి తల పైకెత్తి చూశాడు. సౌజన్య కవితలు చదువుతోంది. ఆమె పెదాల మీద నవ్వు కనబడుతోంది. చైతన్యకేసి చూశాడు. అతను సౌజన్య కేసి చూస్తున్నాడు. ఆ చూపులో అనురాగం ఉంది, ఆరాధన ఉంది. సౌజన్య డైరీలో రాసినట్టు ఏదో అవ్యక్తమైన భావన ఉంది.

కొన్ని కవితలు చదవడానికి ప్రయత్నించాడు. కాని సరిగా అర్థం కావటం లేదు.

"ఇవన్నీ పూర్వం మీరు చదివినవే కదా?" అంది సౌజన్య.

"అవును." మళ్ళీ కొంతసేపు మాటలు కరువయ్యాయి.

"అలా మా తోటలోకి వెళదాం వస్తారా?" అన్నాడు చైతన్య. ఇంటి వెనుక తోట ఉంది. సౌజన్య స్వయంగా పెంచుతోందా తోటని.

"మీ తోటచూస్తే నాకు ఇన్స్పిరేషన్ వస్తుంది. టాగూర్‌లా తోటమీద కవిత్వంరాయాలనిపిస్తోంది.' సౌజన్య లేచింది.

"నాకు చిన్న పనుంది. మీరు వెళ్ళండి" త్వరత్వరగా అన్నాడు రాజశేఖరం. వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. దూరంగా వాళ్ళ మాటలు వినిపిస్తున్నాయి చిన్నగా. సౌజన్య నవ్వుతూన్నట్టుగా ఉంది.

"వాళ్ళిద్దరూ ఎంత హాపీగా ఉన్నారు." హఠాత్తుగా అనిపించింది రాజశేఖరానికి.

వాళ్ళు చేస్తున్నది తప్పా? కాదేమో? ఏమో ఏమిటి — కాదు.

సౌజన్య తనపట్ల తప్పుగా ప్రవర్తించిందా? లేదేమో? అసలు సౌజన్య పట్ల తన ప్రవర్తన ఎలా ఉంది. తను సౌజన్యకు చేసిందేమిటి? ఆమెకి తనేం ఇచ్చాడు. డబ్బు? హోదానా? రక్షణా? ఇవన్నీ సౌజన్య తనకు తనే సాధించుకో గలదు. మరి తను చేసిందేమిటి? ఏమీలేదు. ఆమెను అసలు పట్టించుకో లేదు. ఆమెను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించ లేదు. ఆమెను ఒక మర మనిషిగా భావించాడు.

మరి చైతన్య? తను వదిలేసిన ఖాళీని పూర్తి చేశాడు. చైతన్య నిజంగా దురదృష్టవంతుడు. సౌజన్యని పొందలేకపోయాడు. తను సౌజన్యని పొందీ పొందలేకపోయాడు. మిస్సెడ్ రియల్లీ సంథింగ్.

ఇప్పుడు తనేం చెయ్యాలి? సౌజన్యకు డైవోర్స్ ఇవ్వడమా లేక చైతన్యకి దూరంగా ఉండమని హెచ్చరించడమా?

తనుమాత్రం పెళ్ళయిన తర్వాత ఎంతమందితో తిరగలేదు. తనది తప్పు కాదా? తన లోపాల ముందు సౌజన్య లోపం ఎంత?

తన కసలు ప్రేమించగల హృదయం ఉందా? లేదేమో. నిజంగా ప్రేమతో తన హృదయం ఎప్పుడైనా స్పందించిందా?

ఇప్పుడేం చెయ్యాలి? హఠాత్తుగా ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది. ఏం చెయ్యకుండా ఉండిపోవడమే! తనకు, సౌజన్యకూ మధ్య ఉన్న సంబంధం సిల్కుదారాల్లాంటివి. అవి గట్టిగా లాగితే తెగిపోతాయి. ప్రయోజనం ఉండదు. అలాగ లాగకుండా ఉంచినంతవరకు అవి అందంగా ఉంటాయి.

అయినా వాళ్ళ సంతోషాన్ని తనెందుకు పాడు చెయ్యాలి? అట్లు వాళ్ళంత ఆనందంగా ఉన్నారు. గుండె సన్నగా మూలిగింది.

చీకటి వెలుతురును ఆక్రమించుకుంటోంది. వెలుతురు చీకటిలో కలిసిపోతోంది.

వాళ్ళిద్దరూ వస్తున్నారు తనకేసి.

అతను ఏదో అంటున్నాడు.

ఆమె నవ్వుతోంది.

ఆమె ఏదో అంటోంది.

అతను నవ్వుతున్నాడు.

"ఏమిటి లైటుకూడా వేసుకోకుండా ఆలోచిస్తున్నారు?" నవ్వుతూ అంది సౌజన్య.

"సిల్కుదారాలు." అప్రయత్నంగా అన్నాడు రాజశేఖరం.


ఉచితం! ఉచితం!!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

BHARAT AYURVEDASHRAM,
P.O. Katri Sarai (Gaya)

డా॥ పి.వి.కె.రావ్, B A



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్-వైద్యాచార్య)
వివాహము కాయింకా వేయ నవసరము లేదు. మురళ్లాస మలవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ...

రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్ 700

SUVARNA

ఇంకా పొడుగు ఎదగండి
2" — 8"



నూతన శాస్త్ర పద్ధతుల లో వ్యాయామములు లేకుండా పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ పురుషులకు పిల్లలకు అనువైనది. ఏ వింటి కోర్సు లేక పుస్తకం సారోకటి ఏంతవస్తాతం లేదు. వివరములు హిందీలోగాని ఇంగ్లీషులోగాని ఉచితం.

New C. T. Hospital
Azad Market, Delhi.

అంబడిపూడి క్రొత్త పుస్తకాలు

స్త్రీల నాకర్షించడమెలా
వెల : రెండు రూపాయలు

భయమెందుకు
వెల : మూడు రూపాయలు

(హస్త ప్రయోగ బాధితులకు సందేహాలకు భయాలకు సమస్యలకు పరిష్కారం)

ప్రతి యువతీ యువకుడు చదివి తీరవలసిన పుస్తకాలు. ఏడు రూపాయలు మనియార్డరు పంపినవారికి పుస్తకాలు పంపబడును. వి. పి. పద్ధతి లేదు.

జలజ ప్రచురణలు - విజయవాడ-2.